## మెలవాయిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు.

మడకశిర టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త.

మత్తు వద్దు జీవితం ముద్దు నినాదం తో గ్రామంలో చైతన్యం. మడకశిర మండల పరిధిలోని మెళవాయి గ్రామంలో ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. ఆదివారం ముగింపు రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిషా ముక్త్‌భారత్ అభియాన్" అనే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు రోజు చేపట్టారు. ఈ సందర్భంగా మత్తు వద్దు జీవితం ముద్దు అనే అంశంపై గ్రామంలో నినాదాలు చేస్తూ చైతన్యపరిచారు.ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా ప్రతిరోజు ప్రతి కార్యక్రమం ద్వారా ఏదో ఒక సందేశాన్ని అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం తీసుకొరావడానికి ఈ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడింది. వారం రోజులలో భాగంగా ప్రతిరోజు ఆరోగ్యం , ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. మరో రోజు సేవా కార్యక్రమాలు ,మరో రోజు సేవా కార్యక్రమాలు పరిశుభ్రత,తదితర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యంతో పాటు విద్యార్థుల్లో విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని ఈ ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ ద్వారా నిర్వహించారు. గత వారం రోజులుగా ఈ గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహిస్తూ వివిధ కార్యక్రమాల్ని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ హేమలత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్రిష్టప్ప, మురళి తదితర బృందం ఆధ్వర్యంలో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నారు.ఈ వారం రోజులగా వివిధ శాఖల అధికారులులు పాల్గొని ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను తెలియజేస్తూ ప్రజల్లో విద్యార్థుల్లో చైతన్యం తీసుకో రావడం జరిగింది మరోవైపు స్వచ్ఛంద సంస్థలు కూడా మమేకం చేయడం ద్వారా సేవా కార్యక్రమంలో తమ వంతు కార్యక్రమాన్ని వారు కూడా ఈ ఎన్ఎస్ఎస్ క్యాంపులో అందించడం కూడా విశేషం.ఈ సందర్భంగా గ్రామస్తులు గోశాల నాగరాజు ఖీసర్పంచ్ రంగనాథ్ నాయకులు శివఖితదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కణితి(సాంబారు)

- చికిత్స అందించిన వెటర్నరీ సిబ్బంది



గాయపడ్డ కణితికి చికిత్స చేస్తున్న ఫారెస్ట్ అధికారులు

అగళి, నవంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని జంగమరపల్లి పొలాల్లో ఒకకణితి(సాంబారు) పొలాల మధ్యలో ఇనుప కడ్డీలకు తగిలి తీవ్రంగా గాయపడి పొలంలోనే పడి ఉంది. ఇది గమనించిన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఫారెస్ట్ అధికారి కంప్లీనాయక్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వెటర్నరీ వైద్యులను రప్పించి చికిత్స చేయించారు. ఇంజెక్షన్ వేసయడంతోపాటు గాయపడ్డ ప్రాంతంలో కుట్లను వేశారు. ఈ విషయమై ప్రభాతవార్త ఫారెస్ట్ అధికారిని ఈ విషయంపై ప్రశ్నించగా కణితి (సాంబారు) అనే జంతువు ఈ ప్రాంతంలో అరుదుగా కనిపిస్తుందని, ఎక్కడో తప్పించుకుని ఈ పొలాల్లోకి వచ్చిందని, ఇక్కడ గాయపడిన విషయాన్ని రైతులు సమాచారం అందించడంతో దానికి చికిత్స చేసి అడవుల్లోకి వదులుతామని ఫారెస్టు అధికారులు తెలిపారు.

## అన్నదాత సుఖీభవతో రైతన్నలు సుఖంగా

అగళి, నవంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ కింద రెండో విడత రూ.5వేలను పిఎం కిసాన్ కింద రూ.2వేలను రైతులకు ఏక కాలంలో జమా చేశారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బు జమా అవడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లి విరిసింది. అగళి మండలంలో 5,747 మంది రైతులకుగాను 3.76 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమా అయింది. అటు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి 13,500 మాత్రమే ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ కింద ఏటా 20వేలను రైతుల ఖాతాల్లోకి జమా చేయాలని నిర్ణయించి రెండో విడత కూడా అర్హులైన రైతులందరికీ జమా కావడంతో అన్నదాతలు సుఖంగా ఉన్నారని తెలుగుదేశం ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం చంద్రబాబు శ్రమిస్తున్నారని రాబోవు రోజుల్లో రైతులను రాజుగా చేస్తారని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమా అవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి వల్ల డబ్బులు జమా అవుతున్నాయని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు రాజన్న, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ ముఖ్యమంత్రి చేశారని వారి సేవలను కొనియాడారు.

## సాంకేతిక విద్యపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రొళ్ల నవంబర్23 ప్రభాతవార్త:

నూతన సాంకేతిక విద్యపై ఉపాధ్యాయులకు,పదవ తరగతి విద్యార్థులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల కేంద్రంలో గల మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం రెండవ రోజు నూతన సాంకేతిక విద్య పై ఉపాధ్యాయులకు,విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఏవో యోగానంద ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ లైఫ్ కోచ్ ఆరిఫ్ పాషా ,సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ ట్రైనర్ అనిలా,కో ట్రైనర్ గురుభ్ కుమార్ బృందం బెంగళూరు వారిచే శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు పలు సూచనలు సూచిస్తూ.. విద్యార్థుల వారి మనస్తత్వానికి అనుగుణంగా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడిని తట్టుకొని,విద్యార్థులు శ్రద్ధగా చదవాలని మొబైల్,టివి లాంటి సోషల్ మీడియా వాడకాన్ని, తగ్గించి ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.ఉపాధ్యాయులు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా నూతన విద్యా విధానాలను తరగతి గదులలో అవలంబించి వారి అభివృద్ధికి తోడ్పడాలనీ ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల గురించి ఎవరు కూడా ఒత్తిడికిలోను కాకుండా ఉపాధ్యాయుల సూచనలను అనుసరించి చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాం డెంట్, సన్నతిమ్మప్ప విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లా డుతూ.. చదువుతోనే అన్ని సాధ్యమవుతుందనీ దానికి అణుగుణంగా మురళి పాఠశాల ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో యోగానంద్, ప్రధానోపా ధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయులబృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనకదాసు జయంతి వేడుకలు



జ్యోతులను మోస్తున్న మహిళలు

లేపాక్షి, నవంబర్ 23 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని కల్లూరులో కురువ సోదరుల ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షతో యువకులు ఉత్సవాలు నిర్వహించారు. ఇంటి నుండి వీధుల గుండా జ్యోతులను ఊరేగింపుగా తీసుకొని వచ్చి కనకదాసు వద్ద అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ, మండల కన్వీనర్ అభిలాష్, వీరశేఖర్, కురువ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబా భజనతో చిత్రపటం ఊరేగింపు



శ్రీ సత్యసాయి చిత్రపటం ఊరేగేస్తున్న దృశ్యం

పెనుకొండ నవంబర్ 23 ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి మహోత్సవం సందర్భంగా ఆదివారం పెనుగొండ పట్టణంలో భజన మందిరము నందు బాబా భక్తులు పూజలు నిర్వహించి భజనలు చేశారు. పెనుకొండ నగర పంచాయతీ ఒకటో వార్డు ఇస్లాపురం గ్రామం నందు శ్రీ సత్య సాయి బాబా భజన బృందం ఆధ్వర్యంలో బాబా చిత్రపటాన్ని ఊరేగిస్తూ భజనలు నిర్వహించారు.తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ కౌన్సిలర్ గీత హనుమంతు, గురుస్వామి పోతన్న, భజన బృందం సాకల పోతన్న, మూర్తి, హరి, చిన్నా, చెన్నమ్మ, లక్ష్మమ్మ, దాసరి తిప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు



నాగానపల్లిలో సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొన్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, నవంబర్ 23 ప్రభాతవార్త

లేపాక్షి మండలం నాగానపల్లిలో గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టాడు. అనంతరం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సాయి భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సత్యసాయి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సాయి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువను శుభ్రం చేయించిన అధికారులు




మురికి కాలువను శుభ్రం చేసిన దృశ్యం.

కనగానపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో గత వారం వార్తాపత్రికలో రోడ్లపై పారుతున్న మురుగునీరు అనే కథనం రావడం జరిగింది. అందుకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి మనోహర్ ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మి కులతో గ్రామంలోని ప్రధాన రహదారిలోని మురుగు కాలువ లో పేరుకు పోయిన చెత్తాచెదారం మట్టిని తీసివేయించి శుభ్రం చేయించారు. దీంతో గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వార్త పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షులు



వివాహానికి హాజరైన మండల అధ్యక్షులు కాలవ సన్నన్న

గుమ్మగట్ట నవంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని శిరిగేదొడ్డి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల వివాహ మహోత్సవానికి పాల్గొని నూతన వధూవరులను మండల కన్వీనర్ కాలవ సన్నన్న ఆశీర్వదించారు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్త బూదిపల్లి రంగప్ప కుమారుని వివాహానికి హాజరై లోకేష్ లక్ష్మి అను నూతన వధూవరులును నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని దేవుడు కాపాడాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు వివాహానికి హాజరైన ముఖ్య అతిథులను శాలవా వేసి పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బేలోడు సంజీవ, పైదొడ్డి రాజు, గొల్లపల్లి ప్రకాష్, పులకుంట పాలయ్య, ప్రహ్లాద, పాలయ్య, రేవన్న, సన్న పాలయ్య, గొర్ల రంగప్ప,టిడిపి నాయకులు,కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు

## నేటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం



మంజునాథ్

అమరాపురం నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోనేటి నుండి 27 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టినట్లు వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి సందేశం తెలిపి అలాగే వ్యవసాయ రంగాన్ని ముందుకు నడపడానికి రైతుల సలహాలు సూచనలు అలాగే రైతులకు ముఖ్యమంత్రి తెలియజేసిన పంచ సూత్రాలను తెలియజేసే కార్యక్రమం ఉంటుంది. అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో బీడు ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలవలు పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతుంది. అవసరం ఉన్న రైతులు మీ రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

## సత్యసాయి భక్తులకు అల్పాహారం





అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల నవంబర్ 23 ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో ఆదివారం జరుగుతున్న నేపథ్యంలో ఆ వేడుకలకు వెళుతున్న సత్య సాయి భక్తులకు గోరంట్ల పటంలోని బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున అల్పాహార భోజనాన్ని స్థానిక భక్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు మాజీ ఎంపీపీ నిర్మల విద్యాధరణి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల సందర్భంగా బస్టాండ్ వద్ద సత్తి సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి కీర్తనలు భజనలు చేపట్టారు. అనంతరం దాదాపుగా వెయ్యి మంది సత్యసాయి భక్తులకు అల్పాహారం భోజనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు మారెమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ దేవీ స్వామి, నిమ్మల విద్యాధరణి, డాక్టర్ రామయ్య, పొగాకు హరి, మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, గాజుల రమేష్, సూరి, వెంకటేష్, సత్య సాయి భజన మండలి సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

శత జయంతి నాడు....

## దంత, ఆయుర్వేదిక్ విభాగాలను ప్రారంభించిన నిమ్మల శ్రీధర్

గోరంట్ల నవంబర్ 23 ప్రభాతవార్త



ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తున్న నిమ్మల శ్రీధర్

పట్టణంలోని అరోమా హెల్త్ కేర్ ఆసుపత్రులు పలు విభాగాలను మండల తెలుగుదేశం పార్టీ నేత, సమాజ సేవకులు, నిత్యశ్రీ జ్యువెలరీ యజమాని నిమ్మల శ్రీధర్ చేతుల మీదుగా రిబ్బన్ కతరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణ కేంద్రంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ రోడ్ లో అరోమ హెల్త్ కేర్ నందు భగవాన్ శ్రీ ఈ సందర్భంగాసత్యసాయి బాబా గారి శతజయంతి పురస్కరించుకొని పీస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బొగ్గు సురేష్ వారి ఆహ్వానం మేరకు అరోమ హెల్త్ కేర్ ఆసుపత్రిలో దంత చికిత్సకు సంబందించిన చాంబర్ మరియు ఆయుర్వేదం చికిత్సకు సంబందించిన చాంబర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ అనంతరం కంటి సమస్యలు ఉన్న వారికి ఉచిత కంటి పరీక్షలు చేసి అందుకు సంబందించిన కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేసిన టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ మరియు డాక్టర్ బొగ్గు సురేష్ ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు కనకధాస జయంతి ఉత్సవాలు

- ముఖ్య అతిథులుగా స్వామీజీలు,ప్రజా ప్రతినిధులు, రాక

అమరాపురం నవంబర్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కురుబవీధిలో ఉన్న కనకదాస దేవాలయం నందు సోమ వారం కనకదాసర 538వ జయంతోత్స వాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు కనకదాస యువక సంఘం మరియు హాలు మతద కుల బాంధవులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాగినెలె పీఠాధిపతులు శ్రీనిరంజన తారకనంద పురి మహా స్వామీజీ, వసదుర్గ మఠం శ్రీ ఈశ్వరా నందపురి స్వామీజీ, తుమకూరు సిద్దేశ్వర మఠం శ్రీ చంద్రశేఖర్ ఒడేయర్ మరియు ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ పార్థసారథి, మంత్రి సవిత, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, సర్పంచ్ వాగేష్ లు విచ్చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సోమవారం పూజా కార్యక్రమాలు గురవయ్య లచే ధోని సేవ, మరియు హారతి ఉత్సవాలు,మహామంగళహారతి, మధ్యాహ్నం అమరాపురం నడలుమనే తిప్పేస్వామి, తమ్మడేపల్లి ఎం.లింగన్నలచే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం కనకదాస భావ చిత్రాన్ని పట్టణంలో ఊరేగింపు కార్యక్రమాన్ని ఉంటుందని, ఈ కార్యక్రమానికి కుల బాంధవులు అమరాపురం, మద్దనకుంట, తమ్మడే పల్లి, వలస, దేవగానపల్లి, వీరాపురం , హాలుకూరు, ఎర్రగుంటపల్లి నుండి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా సత్య సాయి శత జయంతి ఉత్సవాలు



సత్యసాయి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న భజన మండలి సభ్యులు

తాడిమర్రి నవంబర్ 23 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో ఆదివారం శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు సత్యసాయి భక్తులు ఘనంగా నిర్వహించారు. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ తూర్పుముఖ ఆంజనేయస్వామి దేవాలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్యసాయిబాబా వారి చిత్రపటం, పాదుకలు ను భజన చేసుకుంటూ ఊరేగింపుగా తీసుకొని అమ్మవారి శాల నుంచి ప్రధాన వీధిలో వీరభద్ర స్వామి దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం ప్రధాన రహదారిలో శ్రీ సత్యసాయి బాబా వారి చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన మండలి కన్వీనర్ బూరిశెట్టి శంకర నారాయణ గుప్త, మోదుగులకుంట చిలకల రమణారెడ్డి, మద్దెల చెరువు పుల్లయ్య, రాముడు,బద్రీనాథ్,మారుతి, సత్యనారాయణ, సురేంద్ర చిన్నారి అతుల్య తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 30 లోపు ప్రభుత్వ గృహాలకు దరఖాస్తు చేసుకోండి



ఎఈ త్రిశూల్

గుడిబండ నవంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో నూతన గృహాల మంజూరుకు నవంబర్ 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ త్రిశూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు గ్రామపంచాయతీలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను సంప్రదించి ఇళ్ళు లేని ప్రజలు రేషన్ కార్డు లోని కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు ,రేషన్ కార్డు లోని యజమాని బ్యాంక్ ఖాతా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డును అందించి ఇల్లు అవసరమైన వారు తన సొంత స్థలంలో జియో ట్యాగ్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిరుపేదలు ఇతర వివరాల కోసం మండలంలోని హౌసింగ్ కార్యాలయం లోని హౌసింగ్ ఏఈ త్రిశూల్, వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి సంప్రదించాలని మండల ప్రజలను కోరారు.

## మేడాపురంలో ఘనంగా భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుక

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



సత్యసాయిబాబా జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో ఆదివారం శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కుమ్మర వీధిలోని సత్యసాయిబాబా వాటర్ ట్యాంక్ క్రింద ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్య సాయిబాబా విగ్రహానికి విద్యుత్ దీపాలంకరణ గావించి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ముందు బాబా కీర్తనలు ఆలపించారు. తదుపరి ఆదివారం రాత్రి స్వామివారి భక్తి పాటలు పాడుతూ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. సత్య సాయిబాబా పేద ప్రజల కోసం విద్యా, వైద్యం తాగునీటి సరఫరా ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుని సన్మానించిన నాయకులు



సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుని సన్మానితున్న వైసీపీ నాయకులు

అనంతపురం రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త

అనంత రూరల్ మండల జడ్పిటిసి సభ్యుడు, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎంపికైన జూటూరు చంద్రకుమార్‌ను చెన్నైకొత్తపల్లి మండల వైసీపీ నాయకులు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను వారు సత్య సాయి జిల్లాలోని ఎస్సీ సమ స్యలపై నిరంతరం పోరా టం చేసి ఎస్సీలకు అండగా ఉండి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మొండి అంజి, మొండి మారుతి, తిమ్మరాజు, మొండి అశోక్, నడిపి ఓబుళప్ప,గణేష్, ఆనంద్, అనిల్‌లు పాల్గొన్నారు.

## సహకారి రత్న అవార్డు అందుకున్న వెంకటేష్ హెగ్డేకు ఘన సన్మానం



వెంకటేష్ హెగ్డేకు సన్మానిస్తున్న దృశ్యం

బళ్లారి నవంబర్ 23 ప్రభాతవార్త:

సహకారి రత్న అవార్డు అందుకున్న వెంకటేష్ హెగ్డే మరియు వెంకటేష్ ఉప్పరకు బళ్లారిలోని బాపూజీ నగరం శ్రీరామ దేవస్థానంలో బాపూజీ నగర్ కార్పొరేటర్ ఉమాదేవి శివరాజ్ మరియు శ్రీరామ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు రామకృష్ణయ్య, వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాపూజీ నగర కార్పొరేటర్ ఉమాదేవి శివరాజ్ మాట్లాడుతూ వెంకటేష్ హెగ్డే చేసిన కార్య వైఖరి బళ్లారి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా పనిచేశారు, మరియు కర్ణాటక కెపిసిసి మీడియా ప్రతినిధిగా కొనసాగుతున్నారు మరియు సహకరి క్షేత్రంలో అధ్యక్షులుగా కొనసాగారు అందుకుగాను కర్ణాటక ప్రభుత్వం నుండి సహకారి రత్న అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని మరియు ఇంకా ఎన్నో పదవులను పొందాలని తెలియజేశారు. శ్రీరామ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు రామకృష్ణయ్య మాట్లాడుతూ వెంకటేష్ హెగ్డే మరియు వెంకటేష్ ఉప్ప రసహకారి రత్న అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషమని తెలియజేశారు. వెంకటేష్ హెగ్డే మాట్లాడుతూ బాపూజీ నగర కార్పొరేటర్ ఉమాదేవి శివరాజ్ మరియు శ్రీరామ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు రామకృష్ణయ్య మరియు పెద్దలు యువకులు నాకు సన్మానం చేసినందుకు సంతోషంగా ఉందని మరియు మీ సహకారంతో ఇంకా చురుకుగా పనిచేస్తూ ముందుకు పోతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బళ్లారి బుడ సభ్యులు కె ఎస్ భరత్ కుమార్,మరియు ప్రముఖులు ఎల్లన్న, వన్నూరప్ప, హనుమంతప్ప అంజినప్ప,ఏ.టీ.తాయన్న, వన్నూర స్వామి, ఆనంద్ ,రాము, బుజ్జి వన్నూరప్ప, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా జయంతి వేడుకలు




కన్యకా పరమేశ్వరి ఆలయంలో చిన్నారులు ఆటపాటలతో సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

మడకశిర టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

భగవాన్ సత్య సాయిబాబా 100 వ జ యంతిని ఆదివారం మడకశిర పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ,మహిళలు,చిన్నారులు భక్తులు, అంగరంగ వైభవంగా సాయిబాబ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం మహిళ సభ్యులు,చిన్నారులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం పట్టణంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ సాయిబాబా సంకీర్తనలతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరు లతో కలిసి సాయిబాబాను ఆరాధిస్తూ ఆటపాటలతో ప్రజలకు వివరించారు.ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సత్యసాయి భజనలు చేశారు. సత్యసాయి స్ఫూర్తితో సమాజసేవకు ఆర్యవైశ్య సంఘం సేవా సమితి సభ్యులు సూచించారు. అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సాయంత్రం చిన్నారులతో కలిసి వివిధ భక్తిశ్రద్ధలతో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యులు సంకీర్తన, సుప్రభాతం, మహిళలు వ్రతం నిర్వహించారు.

## ఘనంగా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు

రామగిరి, నవంబర్ 23 ప్రభాతవార్త

సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పేరూరులోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు భగవాన్ సత్యసాయిబాబా చిత్రాన్ని పెన్నుతో చిత్రీకరించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మానవ సేవయే మాధవసేవ అనే సత్యాన్ని తెలియజేసిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మానవులకి నిత్య స్ఫూర్తి అని తెలియజేశారు.

04ATP23_04ATP23.qxd 23-11-2025 PM 11:29 Page 1



# పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ 74వ రోజు ప్రజాదర్బార్

## ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని హామీ

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యం) నవంబర్ 23 ప్రభాతవార్త :
విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని తన క్యాంప్ సైట్ లో ఉదయం 74వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్ ను కలిసేందుకు సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్ ఆయా సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోద్బలంతో తనపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి అక్రమ కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన డి.లోకేష్ విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్న తాను.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని, సాయం అందించి అండగా నిలవాలని బుక్కపట్నంకు చెందిన గాజుల రామాంజనేయులు విన్నవించారు. సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన రెండున్నర సెంట్ల ఇంటి స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో హనుమంతరెడ్డి ఆక్రమించారని, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని ముదిగుబ్బ మండలం మాకర్లకుంటపల్లికి చెందిన టి.నాగభూషణం మంత్రి నారా లోకేష్ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎంఏ బీఈడీ చదివిన తనకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టప ర్తిలోని ఎండోమెంట్ కార్యాల యంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని పుట్టపర్తికి చెందిన ఎన్.జయ లక్ష్మి విజ్ఞప్తి చేశా రు. ఆయా వినతులను పరిశీ లించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.



అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

# తెలంగాణ ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి

శ్రీ సత్యసాయి జిల్లా ( వైద్యము) నవంబర్ 23 ప్రభాతవార్త:
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టపర్తి విమానాశ్రయం లో ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహూ కరించి శాలువతో సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్ ,కందుల దుర్గేష్ ,సవితమ్మ, మిత్ర మంత్రు లు ,ఎంపీలు ,పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, ,మడకశిర ఎమ్మె ల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు ఎ మ్మెల్యే పరిటాల సునీత , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కంది కుంట,ఇతర ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తి హిల్ హ్యూ స్టేడియంలో బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 23 ప్రభాతవార్త
మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు న్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజ యాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పు ను తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్ అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నా మన్నారు. అర్జీ ఇచ్చేట ప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరి ంచాలన్నారు. రిపీటె డ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్ర మాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

# ముగిసిన రెండు రోజుల సాంకేతిక సలహా కమిటీ సమావేశం

అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో
దేశవ్యాప్తంగా వాతావరణ స్థితిస్థాపక ప్రాజెక్టుల అమలుపై పనిచేస్తున్న వివిధ సంస్థల నుండి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు అనంతపురం జిల్లాలోని అసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ అమలు చేస్తున్న క్లైమేట్ అడాప్టేషన్ అండ్ రెసిలెన్స్ ఇన్ అగ్రికల్చర్ (సిఎఆర్ఎ) ప్రాజెక్టును ప్రశంసించారు. ఇది మొత్తం దేశానికే ఆదర్శంగా మారగలదని వారు అభిప్రాయపడ్డారు. రెండు రోజుల సాంకేతిక సలహా కమిటీ సమావేశం ముగింపులో జిల్లాలోని 12 దత్తత గ్రామాలలో కమ్యూనిటీ ఆధారిత సంస్థ లను చేర్చే ప్రక్రియను వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రశంసించారు. ఇక్కడ సహజ వనరులను సంరక్షించడానికి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు వ్యవసాయాన్ని స్వీకరించడానికి అద్భుతమైన ప్రయత్నం జరుగుతోందని వక్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎఎఫ్‌సిఇ డైరెక్టర్ వై.వి.మల్లా రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం నుండి కొన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి గ్రామాలలోని పరిస్థితుల యొక్క ప్రాథమికాన్ని అధ్యయనం చేయడానికి చిన్న రూమినెంట్‌లను చూసుకునే విధానంలో, నీటి వనరులను అభివృద్ధి చేయడంలో, దుర్బలత్వాలను తగ్గించడానికి ఐదు పొరల వ్యవసాయ పర్యావరణ భావనను స్వీకరించడంలో కమ్యూనిటీలను చేర్చే మార్పును తీసుకువస్తోందని అన్నారు. ఐసీఏఆర్ మాజీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్ .హెచ్. రవీంద్రనాథ్, అదే సంస్థ కు చెందిన బి.ఎస్.సుష్మ, ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యా లయంలోని వ్యవసాయ మాజీ డీన్ టి.యెల్లమంద రెడ్డితో కలిసి గ్రామాలను సందర్శించిన తర్వా త, కోర్సు దిద్దుబాట్లకు కొన్ని ఆచ రణాత్మక సూచనలు ఇచ్చారు. ప్రాజెక్ట్ అమలు చేయబడుతున్న విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఎఫ్‌ఈసి గ్రామస్తు లను కలుపుకుని తన సొంత నిధులతో ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్న విధానం, ఎఎఫ్ఇసి సిబ్బ ంది క్షేత్రస్థాయిలో అన్ని అంశాలను జాగ్రత్తగా పరిగ ణనలోకి తీసుకు ంటు న్నందున, ఈ ప్రాజెక్ట్ దేశానికి ఒక రోల్ మోడల్‌గా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఒక గ్రామం లోని రైతు లందరినీ కలిపి సాధార ణంగా చెట్లను నాటడానికి, సాధారణ వనరులను ఉపయోగించు కోవడం ద్వారా వ్యవసాయం చేయడానికి సహకార పద్ధతి ఇతరులు ఈ నమూనాను అనుకరి ంచడానికి చాలా ఆకర్షణీయంగా ఉందని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. ఎఫ్‌సి ఎస్, వాసన్ ప్రతినిధులు భక్తర్ వలి, పవన్, గోపాల్ రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఎఫ్‌సిఇ డైరెక్టర్ వై.వి.మల్లా రెడ్డి

# మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి మొదటి స్థానం పొందిన విద్యార్థులను కాకుండా తర్వాతి స్థానం పొందిన విద్యార్థులను ఎంపిక చేయడం అన్యాయం - అనంతపురం జిల్లా శాఖ ఎపిటిఎఫ్-1938

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త
మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి మొదటి స్థానం పొందిన విద్యార్థులను కాకుండ తర్వాతి స్థానం పొందిన విద్యార్థులను ఎంపిక చేయడం అన్యాయం అని ఎపిటిఎఫ్-1938 నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజున విజయవాడలో మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి సంబంధించి అనంతపురం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఒకటి, రెండు, మూడు స్థానాలలో ఎన్నికైన వారిలో ఒకటవ స్థానం పొందిన విద్యార్థికి రాజ్యాంగ దినోత్సవం రోజున అవకాశం ఉంటుందని పోటీలు నిర్వహించి ఎన్నిక చేయడం జరిగింది. మొదటి స్థానం పొందిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో సన్మాన కార్యక్రమం మరియు నియోజకవర్గ స్థాయిలో, జిల్లాస్థాయిలో కూడా అసెంబ్లీలో ఏవిధంగా మాట్లాడాలో తర్ఫీదు కూడా ఇవ్వడం జరిగింది. అయితే అనంతపురం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో మొదటి స్థానం విద్యార్థులకు కాకుండా తర్వాతి స్థానంలోని విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ విషయంపై అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి గారిని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ సంప్రదించగా రాష్ట్ర స్థాయిలో పారామీటర్స్ అనుసరించి ఎన్నికైన ముగ్గురిలో ఒకరిని సెలెక్ట్ చేసి రాష్ట్రస్థాయినుండే సెలక్షన్ లిస్ట్ వచ్చిందని జిల్లా స్థాయి నుండి మొదటి మూడు స్థానాల పేర్లు మాత్రమే మేము పంపించడం జరిగిందని, సెలక్షన్ జిల్లాస్థాయిలో జరగలేదని తెలియజేశారు. అయితే ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నియోజక వర్గస్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు, పేపర్ స్టేట్మెంట్ లు ఇచ్చి చివరికి 1వ స్థానం పొందిన విద్యార్థులకు కాకుండా వారి తర్వాత స్థానాలకు వచ్చిన విద్యార్థులకు అవకాశం కల్పించడం భావ్యం కాదని అనంతపురం అర్బన్ నియోజకవర్గము నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తపోవనం నందు అలేఖ్య అనే అమ్మాయిని సెలెక్ట్ చేయాల్సి ఉండగా ఆ అమ్మాయిని కాకుండా తర్వాత వారికి అవకాశం కల్పించడం జరిగింది అని ఉదాహరణలతో తెలియజేయ డం జరిగింది. ఇలా మరికొన్ని నియోజకవర్గాల్లో జరిగాయని తిశిగినీ 1938 అనంతపురం జిల్లా శాఖ విద్యాశాఖాధికారి గారికి తెలియజేసింది. మొదటి స్థానం పొందిన విద్యా ర్థులు తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్ర నిరు త్సాహానికి గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని నిన్నటి నుండి ఏపీటీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు గారి ద్వారా రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి మరియు విద్యాశాఖ మంత్రి గారు, మంత్రి వీటీదీ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కొన్ని జిల్లాల్లో మార్పు చేయడం జరిగింది.కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు అనంతపురం జిల్లాలోని మొదటి స్థానం పొందిన విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సవరించాలని ఏపీటీఎఫ్ 1938 అనం తపురం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నది.



ఆర్.శ్రీనివాసనాయక్,

# రాప్తాడులో జగన్ కు జనం నీరాజనాలు

( మొదటి పేజీ తరువాయి ) తల ప్రాణం తోక వచ్చినట్లు అయింది. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు వైఎస్ జగన్ ప్రత్యేకంగా హాజరయ్యారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో రాప్తాడు మండలం లింగనపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు వైఎస్ జగన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ని చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. మరోవైపు.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు వైఎస్ జగన్ కు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కార్లలో రాప్తాడు సమీపంలో రామినేపల్లి వద్ద ఏర్పాటు చేసిన వివాహ వేదిక వద్దకు వైఎస్ జగన్ చేరుకున్నారు. మార్గమధ్యలో వందల సంఖ్యలో అభిమానులు తరలివచ్చి.. వాహనానికి అడ్డుపడ్డారు. జగన్ వారందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డి, తోపుదుర్తి నయనతారెడ్డి దంపతుల కుమార్తె డాక్టర్ మోక్షిత విష్ణుప్రియారెడ్డి, డాక్టర్ తేజేష్ రెడ్డిల వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుకలో జగన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోపుదుర్తి సోదరులు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి (చందు), మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొని వైఎస్ జగన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. వివాహ వేదిక వద్ద నుంచి బయటకు వచ్చే సమయంలో జగన్ తో కరచాలనం చేసేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీ పడ్డారు. దీంతో అక్కడ తీవ్ర తోపులాట జరిగింది. అడ్డంగా వేసిన ఇనుప కడ్డీలు కూడా కొంత భాగం తోసి వేశారు .జగన్ అందరికీ అభివాదం చేస్తూ.. మళ్లీ రోడ్డు మార్గంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. జగన్ వెంట భారీ సంఖ్యలో అభిమానులు వాహనాల్లో వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద జగన్ను కలిసేందుకు పోటీ పడ్డారు. జగన్ కు వచ్చిన జనాన్ని చూసి చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు కుమార్తె వివాహం కన్నుల పండుగగా జరిగింది. రాప్తాడు నియోజకవర్గం నుంచి కాకుండా ఇతర ప్రాంతాలను కూడా వారి ఎత్తున జనం వచ్చారు.

ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రులు రోజా, ఉషశ్రీ చరణ్, వైసీపీ రాయలసీమ కోఆర్డినేటర్ వేంపల్లి సతీష్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డి, దిద్దకుంట శ్రీధర్ రెడ్డి, మెట్టు గోవింద్ రెడ్డి, అనంతపురం మేయర్ వసీం,అహుడ మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసీపీ నాయకులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాప్తాడు రామాంజనేయులు తదితర నాయకులతో పాటు వివిధ జిల్లాల నుంచి, కర్ణాటక నుంచి కూడా పలువురు నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలోని ముఖ్య ఘట్టాల దృశ్యమాలిక























# తోపుదుర్తి కుటుంబీకుల వివాహ సందడి దృశ్యమాలిక















# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

## - గూగుల్ కంపెనీలకు ఇవ్వడానికి డబ్బులు వస్తాయి.. ప్రభుత్వం మెడికల్ కళాశాల నడపడానికి డబ్బులు లేవా...?..
## - పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని, పిపిపి విధానాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో ఎల్బీనగర్‌లో పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కళాశాలలో నడపడానికి బడ్జెట్ లేదని చెప్పడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమైతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, జిల్లా నాయకులు ఉదయ్, మహేంద్ర, ఆనం ద్, మురళి, వినోద్ మొదలైన వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్